LVPEI
So that all may see
L V Prasad Eye Institute

# అనుభవం...



## సగర్వ ఎల్విపిఇఐయన్



కంటి చికిత్సకోసం ఎల్విపిఇఐ విజయవాడకు వచ్చినప్పుడు కెజియా రోగి సంరక్షణా కౌన్సిలర్లను చూసి ఆకర్షితురాలయి, తానుకూడా వారిలో ఒకరిగా ఉండాలని కలలు కన్నది. ఆమెకు పెద్దగా అర్హత మరియు పని అనుభవం లేవు కానీ కష్టపడి పనిచేస్తూ నేర్చుకోవడానికి సిద్ధంగా ఉన్నది. అదే సమయంలో సంస్థలో ఒక బలమైన రోగి సంరక్షణా కౌన్సిలర్ల దళాన్ని రూపొందించేందుకు ఎల్విపిఇఐ ప్రత్యేక మూడునెలల శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నది.

“కుటుంబ ఇబ్బందులవలన ఇంటర్మీడియట్ తరువాత నేను చదువుకోలేకపోయాను. హైదరాబాద్‌లో ఇచ్చిన ఈ శిక్షణకు నేను ఎంపిక అయినప్పుడు నా సంతోషానికి అవధులు లేవు. ఇతరులతో వ్యవహరించేటప్పుడు సరైన మర్యాదలనుంచి సంపూర్ణ వ్యక్తిత్వ వికాసం వరకూ, అనేక అంశాలలో నాకు శిక్షణనిచ్చారు. ఈ సంవత్సరం నాకూ, నా కుటుంబానికి ఒక సరికొత్త ప్రారంభం. జనవరి 1వ తేదీన నేను ఎల్విపిఇఐ విజయవాడ రోగి సంరక్షణా బృందంలో చేరాను. నేను గాఢంగా విశ్వసించే విలువలున్న సంస్థకు పనిచేయడమే కాక, నా తోబుట్టువులకు మెరుగైన విద్యావకాశాలను ఇవ్వగలనని నేను ఎంతో సంతోషిస్తున్నాను,” అంటున్నది కెజియా.



మీతో ఒక చాలా సంతోషకరమైన వార్తను పంచుకోవడానికి ఈ ఈ–మెయిల్ పంపుతున్నాను. మా బాబు అవ్యుక్త్ రెండు కళ్ళల్లో టోసిస్‌తో పుట్టాడు. 2017 సెప్టెంబర్‌లో బాబుకు ఏడాది నిండినప్పుడు బాబుకు శస్త్రచికిత్స చేయించాలని నిర్ణయించుకుని, గుర్గావ్‌లో మా చుట్టుపక్కల పేరుపొందిన 4 ఆసుపత్రులు ఉన్నప్పటికీ మేము ఎల్విపిఇఐని ఎంచుకున్నాము. బాబు మొదటి పుట్టినరోజు జరిగిన దాదాపు మూడు నెలల తరువాత డా తర్జని వివేక్ దవే తన బృందంతో అవ్యుక్త్‌కి శస్త్రచికిత్స చేసారు. ఆవిడ, ఆవిడ బృందం తమ చిన్నారి రోగితో పాటు, ఆందోళన చెందుతున్న తల్లిదండ్రులకు కూడా చాలా మంచి సంరక్షణనిచ్చారు. ఆవిడ మొదటిరోజునుంచి ఇప్పటివరకూ ఎంతో పారదర్శకంగా మరియు ఓపికగా ఉన్నారు. మా చిన్నబాబు కంటి ఫలితాలపట్ల మేము ఎంతో ఆనందంగా ఉన్నాము. 2019 జనవరి 4వ తేదీ బాబు శస్త్రచికిత్స మొదటి వార్షికోత్సవం. అందుకే మీరు మా సంతోషంలోకూడా పాలుపంచుకోవడానికని మా తాజా కుటుంబ చిత్రాన్ని మీతో పంచుకుంటున్నాను.

ఎల్విపిఇఐ మానవజాతికి ఒక అత్యుత్తమ సేవను అందిస్తున్నది. మీ ఫీజు నిర్మితిలోని పారదర్శకత, ఇతరులకు అన్నింటినీ అందుబాటులో ఉంచుతున్న విధానం, పేదలు మరియు నిరక్షరాస్యులపట్ల ఓపీడీలో మీ సిబ్బంది ఎంత సహాయకారిగా ఉన్నారో చూసి మేము చాలా ముగ్ధులమయ్యాము.

సమాజానికి సహకారం సాధారణంగా, ఇంకా అర్థవంతంగా ఉండవచ్చుననేది మాకు ఒక గొప్ప అవగాహనానుభవం.

– సంఘమిత్ర చక్రవర్తి


మాకు మద్దతునివ్వండి




మీ విరాళం ప్రతి 100లో 95 పేదలకు సేవలనందించడానికి నేరుగా ఉపయోగించబడుతుంది.

You Tube